# PAPER-II
# TELUGU

**Signature and Name of Invigilator**

1. (Signature) ___________________________
   (Name) ___________________________
2. (Signature) ___________________________
   (Name) ___________________________

OMR Sheet No. : ............................................
(To be filled by the Candidate)

Roll No. | | | | | | | | |
(In figures as per admission card)

Roll No.________________________________
(In words)

| J | 2 | 7 | 1 | 2 |
|---|---|---|---|---|

Time : **1 $^1/_4$** hours] [Maximum Marks : **100**

Number of Pages in this Booklet : **12** Number of Questions in this Booklet : **50**

## Instructions for the Candidates

1. Write your roll number in the space provided on the top of this page.
2. This paper consists of fifty multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested to open the booklet and compulsorily examine it as below :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.
   **Example :** Ⓐ Ⓑ ● Ⓓ
   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Sheet given inside the Paper I Booklet only.** If you mark at any place other than in the circle in the OMR Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your Name, Roll Number, Phone Number or put any mark on any part of the OMR Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, or use abusive language or employ any other unfair means, you will render yourself liable to disqualification.
9. You have to return the test question booklet and Original OMR Sheet to the invigilators at the end of the examination compulsorily and must not carry it with you outside the Examination Hall. You are, however, allowed to carry duplicate copy of OMR Sheet on conclusion of examination.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

## परीक्षार्थियों के लिए निर्देश

1. पहले पृष्ठ के ऊपर नियत स्थान पर अपना रोल नम्बर लिखिए ।
2. इस प्रश्न-पत्र में पचास बहुविकल्पीय प्रश्न हैं ।
3. परीक्षा प्रारम्भ होने पर, प्रश्न-पुस्तिका आपको दे दी जायेगी । पहले पाँच मिनट आपको प्रश्न-पुस्तिका खोलने तथा उसकी निम्नलिखित जाँच के लिए दिये जायेंगे, जिसकी जाँच आपको अवश्य करनी है :
   (i) प्रश्न-पुस्तिका खोलने के लिए उसके कवर पेज पर लगी कागज की सील को फाड़ लें । खुली हुई या बिना स्टीकर-सील की पुस्तिका स्वीकार न करें ।
   (ii) **कवर पृष्ठ पर छपे निर्देशानुसार प्रश्न-पुस्तिका के पृष्ठ तथा प्रश्नों की संख्या को अच्छी तरह चैक कर लें कि ये पूरे हैं । दोषपूर्ण पुस्तिका जिनमें पृष्ठ/प्रश्न कम हों या दुबारा आ गये हों या सीरियल में न हों अर्थात् किसी भी प्रकार की त्रुटिपूर्ण पुस्तिका स्वीकार न करें तथा उसी समय उसे लौटाकर उसके स्थान पर दूसरी सही प्रश्न-पुस्तिका ले लें । इसके लिए आपको पाँच मिनट दिये जायेंगे । उसके बाद न तो आपकी प्रश्न-पुस्तिका वापस ली जायेगी और न ही आपको अतिरिक्त समय दिया जायेगा ।**
   (iii) इस जाँच के बाद OMR पत्रक की क्रम संख्या इस प्रश्न-पुस्तिका पर अंकित कर दें ।
4. प्रत्येक प्रश्न के लिए चार उत्तर विकल्प (A), (B), (C) तथा (D) दिये गये हैं । आपको सही उत्तर के वृत्त को पेन से भरकर काला करना है जैसा कि नीचे दिखाया गया है ।
   **उदाहरण :** Ⓐ Ⓑ ● Ⓓ
   जबकि (C) सही उत्तर है ।
5. प्रश्नों के उत्तर **केवल प्रश्न पत्र I के अन्दर दिये गये OMR पत्रक पर ही** अंकित करने हैं । यदि आप OMR पत्रक पर दिये गये वृत्त के अलावा किसी अन्य स्थान पर उत्तर चिह्नांकित करते हैं, तो उसका मूल्यांकन नहीं होगा ।
6. अन्दर दिये गये निर्देशों को ध्यानपूर्वक पढ़ें ।
7. कच्चा काम (Rough Work) इस पुस्तिका के अन्तिम पृष्ठ पर करें ।
8. यदि आप OMR पत्रक पर नियत स्थान के अलावा अपना नाम, रोल नम्बर, फोन नम्बर या कोई भी ऐसा चिह्न जिससे आपकी पहचान हो सके, अंकित करते हैं अथवा अभद्र भाषा का प्रयोग करते हैं, या कोई अन्य अनुचित साधन का प्रयोग करते हैं, तो परीक्षा के लिये अयोग्य घोषित किये जा सकते हैं ।
9. आपको परीक्षा समाप्त होने पर प्रश्न-पुस्तिका एवं मूल OMR पत्रक निरीक्षक महोदय को लौटाना आवश्यक है और परीक्षा समाप्ति के बाद उसे अपने साथ परीक्षा भवन से बाहर न लेकर जायें । हालांकि आप परीक्षा समाप्ति पर OMR पत्रक की डुप्लीकेट प्रति अपने साथ ले जा सकते हैं ।
10. **केवल नीले/काले बाल प्वाईंट पेन का ही इस्तेमाल करें ।**
11. **किसी भी प्रकार का संगणक (कैलकुलेटर) या लाग टेबल आदि का प्रयोग वर्जित है ।**
12. **गलत उत्तरों के लिए कोई अंक काटे नहीं जाएँगे ।**

# TELUGU

## Paper – II

**Note :** This paper contains **fifty (50)** objective-type questions, each question carrying **two (2)** marks. Attempt all the questions.

సూచన : ఈ ప్రశ్న పత్రంలో **యాభై (50)** ప్రశ్నలుంటాయి. ఒక్కొక్క ప్రశ్నకు రెండు **(2)** మార్కులు. అన్ని ప్రశ్నలకు సమాధానాలు తప్పనిసరిగా రాయాలి.

**1.** మూర్ధన్య వర్ణాలు పరమైనప్పుడు తాలవ్యీకరణం చెందని భాష

(A) మలయాళం (B) తెలుగు

(C) కన్నడం (D) తుళు

**2.** భాషా శాస్త్రవేత్తల దృష్టిలో ప్రథమా విభక్తి ప్రత్యయాలు.

(A) సున్న (B) ఒకటి

(C) రెండు (D) మూడు

**3.** ప్రాచీన లింగ విధానాన్ని నిలబెట్టుకొన్న భాష

(A) తమిళం (B) కుడుఖ్

(C) తుళు (D) కువి

**4.** కేతన 'దశకుమార చరిత్ర' కృతి స్వీకర్త

(A) ఎఱ్ఱన (B) నన్నయ

(C) తిక్కన (D) జక్కన

**5.** 'హృదయనేత్రి' నవలా కర్త

(A) వాసిరెడ్డి సీతాదేవి (B) ఆర్. సంధ్యాదేవి

(C) మాలతీ చందూర్ (D) కె. రామలక్ష్మి

**6.** 'పసడి పలుకులు' సామెతల సంకలన కర్త

(A) బిరుదురాజు రామరాజు (B) నాయని కృష్ణకుమారి

(C) కృష్ణశ్రీ (D) నేదునూరి గంగాధరం

**7.** 'కావ్యాదర్శం' రచయిత

(A) విశ్వనాథుడు (B) భరతుడు

(C) దండి (D) కుంతకుడు

8. 'రీతిరాత్మ కావ్యస్య' ప్రతిపాదకులు

(A) ఆనందవర్ధనుడు
(B) క్షేమేంద్రుడు
(C) అభినవగుప్తుడు
(D) వామనుడు

9. గోండుల నృత్య విశేషం

(A) బంజారా
(B) మామిడి
(C) గుసాడి
(D) ధింసా

10. 'వరాహాన్ని' రాజ చిహ్నంగా కలిగిన చక్రవర్తి

(A) కృష్ణదేవరాయలు
(B) రఘునాథ నాయకుడు
(C) శ్రీరంగరాయలు
(D) శాహాజీ

11. అర్థవ్యాకోచానికి ఉదాహరణలు

(i) చెంచు
(ii) పాలు
(iii) బియ్యం
(iv) తైలము

(A) (i), (ii)
(B) (ii), (iii)
(C) (i), (iv)
(D) (ii), (iv)

12. తెలంగాణా మాండలిక పదాలు

(i) గోంగూర
(ii) ఆనిగెపుకాయ
(iii) పుంటికూర
(iv) సొరకాయ

(A) (i), (iv)
(B) (i), (ii)
(C) (ii), (iv)
(D) (ii), (iii)

13. శాసనాలపై పరిశోధన చేసిన పండితులు

(i) తూమాటి దోణప్ప
(ii) గంటిజోగి సోమయాజి
(iii) కందప్ప చెట్టి
(iv) కె.కె. రంగనాథాచార్యులు

(A) (ii), (iv)
(B) (i), (ii)
(C) (ii), (iii)
(D) (iii), (iv)

14. జైమినీ భారత కర్తలు

(i) పిల్లమర్రి పిన వీరభద్రుడు
(ii) సముఖం వేంకటకృష్ణప్ప నాయకుడు
(iii) శ్రీనాథుడు
(iv) వెలిగందల నారయ

(A) (iii), (iv)
(B) (i), (iv)
(C) (i), (ii)
(D) (i), (iii)

15. ఆముక్తమాల్యద కథలు ఏవి ?

(i) యామునాచార్యుని వృత్తాంతం (ii) నిగమశర్మోపాఖ్యానం

(iii) ఖాండిక్య కేశిధ్వజోపాఖ్యానం (iv) గుణనిధి కథ

(A) (i), (ii) (B) (ii), (iii)

(C) (iii), (iv) (D) (i), (iii)

16. దళిత నవలలు

(i) కక్క (ii) ఖాకీ బతుకులు

(iii) హిమజ్వాల (iv) అంతస్స్రవంతి

(A) (i), (iii) (B) (i), (ii)

(C) (ii), (iii) (D) (iii), (iv)

17. సామూహిక జానపద కళారూపాలు

(i) పిట్టల దొర (ii) వీథి భాగోతం

(iii) జంగమదేవర (iv) తోలు బొమ్మలాట

(A) (ii), (iv) (B) (i), (ii)

(C) (ii), (iii) (D) (iii), (iv)

18. రస వాదాలు

(i) అభివ్యక్తి వాదం (ii) ధ్వని వాదం

(iii) సమన్వయ వాదం (iv) అనుమతి వాదం

(A) (i), (ii) (B) (i), (iii)

(C) (i), (iv) (D) (ii), (iii)

19. భాసుని నాటకాలు

(i) అభిజ్ఞాన శాకుంతలం (ii) మృచ్ఛకటికం

(iii) ప్రతిమ (iv) స్వప్నవాసవదత్త

(A) (i), (ii) (B) (ii), (iii)

(C) (iii), (iv) (D) (i), (iv)

20. కృష్ణానదిపై గల శైవక్షేత్రాలు

(i) శ్రీశైలం (ii) శ్రీకాళహస్తి

(iii) అమరావతి (iv) దక్షారామం

(A) (i), (iii) (B) (i), (ii)

(C) (ii), (iii) (D) (iii), (iv)

క్రింది ప్రశ్నలలోని నిశ్చయ వాక్యాల (ని), హేతు వాక్యాల (హే), పరస్పర సంబంధాన్ని గుర్తించండి.

21. (ని) తెలుగును ద్రావిడ భాషగా గుర్తించి, గ్రంథ రూపంలో పెట్టిన మొదటి తెలుగు పండితుడు కోరాడ రామకృష్ణయ్య.

(హే) ఆయన మద్రాసు విశ్వవిద్యాలయ మొదటి ఆచార్యులు కాబట్టి.

(A) (ని), (హే) రెండూ సరైనవి.
(B) (ని) సరైనది, (హే) సరైనది కాదు.
(C) (ని) సరైనది కాదు, (హే) సరైనది.
(D) (ని), (హే) రెండూ సరైనవి కావు.

22. (ని) తొలి తెలుగు ప్రబంధం 'వసుచరిత్ర'

(హే) రామరాజభూషణుడి శ్లేష రచనా సామర్థ్యం వలన.

(A) (హై) సరైనది, (ని) సరైనది కాదు.
(B) (ని) సరైనది, (హే) సరైనది కాదు.
(C) (ని), (హే) రెండూ సరైనవి కావు.
(D) (ని), (హే) రెండూ సరైనవి.

23. (ని) విద్వాన్ విశ్వం 'పెన్నేటి పాట' ప్రసిద్ధమైనది.

(హే) రాయలసీమ స్థితిగతులకు అది దర్పణం.

(A) (ని), (హే) రెండూ సరైనవి.
(B) (ని) సరైనది, (హే) సరైనది కాదు.
(C) (హే) సరైనది, (ని) సరైనది కాదు.
(D) (ని), (హే) రెండూ సరైనవి కావు.

24. (ని) జాయపసేనాని నృత్త రత్నాకరము రచించాడు.

(హే) ఇందులో జానపదుల పేరిణీ నృత్యం పేర్కొనబడింది.

(A) (హే) సరైనది, (ని) సరైనది కాదు.
(B) (ని), (హే) రెండూ సరైనవి.
(C) (ని), (హే) రెండూ సరైనవి కాదు.
(D) (ని) సరైనది, (హే) సరైనది కాదు.

25. (ని) ముగ్గులు ఇంటికి అందాన్ని ఇస్తాయి.

(హే) అందులో శాస్త్రాంశాలు ఉన్నాయి.

(A) (ని), (హే) సరైనవి కాదు.
(B) (ని) సరైనది, (హే) సరైనది కాదు.
(C) (హే) సరైనది, (ని) సరైనది కాదు.
(D) (ని), (హే) రెండూ సరైనవి.

కాలక్రమాన్ని బట్టి సరైన వరుసను నిర్ణయించండి.

**26.** (A) ఎర్రగుడిపాడు శాసనం, యుద్ధమల్లుని బెజవాడ శాసనం, అద్దంకి శాసనం, నందంపూడి శాసనం.

(B) నందంపూడి శాసనం, యుద్ధమల్లుని బెజవాడ శాసనం, ఎర్రగుడిపాడు శాసనం, అద్దంకి శాసనం.

(C) ఎర్రగుడిపాడు శాసనం, అద్దంకి శాసనం, యుద్ధమల్లుని బెజవాడ శాసనం, నందంపూడి శాసనం.

(D) అద్దంకి శాసనం, ఎర్రగుడిపాడు శాసనం, నందంపూడి శాసనం, యుద్ధమల్లుని బెజవాడ శాసనం.

**27.** (A) ధ్వని, వర్ణం, పదం, వాక్యం.

(B) ధ్వని, పదం, వర్ణం, వాక్యం.

(C) వాక్యం, పదం, వర్ణం, ధ్వని.

(D) పదం, వాక్యం, ధ్వని, వర్ణం.

**28.** (A) సుమతీ శతకం, కుక్కుటేశ్వర శతకం, వృషాధిప శతకం, కాళహస్తీశ్వర శతకం.

(B) వృషాధిప శతకం, సుమతీ శతకం, కాళహస్తీశ్వర శతకం, కుక్కుటేశ్వర శతకం.

(C) కుక్కుటేశ్వర శతకం, కాళహస్తీశ్వర శతకం, వృషాధిప శతకం, సుమతీ శతకం.

(D) వృషాధిప శతకం, కుక్కుటేశ్వర శతకం, కాళహస్తీశ్వర శతకం, సుమతీ శతకం.

**29.** (A) హరివంశం, నాచికేతోపాఖ్యానం, భోజరాజీయం, నిర్వచనోత్తర రామాయణం.

(B) హరివంశం, భోజరాజీయం, నాచికేతోపాఖ్యానం, నిర్వచనోత్తర రామాయణం.

(C) నిర్వచనోత్తర రామాయణం, హరివంశం, నాచికేతోపాఖ్యానం, భోజరాజీయం.

(D) నిర్వచనోత్తర రామాయణం, నాచికేతోపాఖ్యానం, హరివంశం, భోజరాజీయం.

**30.** (A) శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం, హరవిలాసం, వీరభద్ర విజయం, పండితారాధ్య చరిత్ర.

(B) హరవిలాసం, పండితారాధ్య చరిత్ర, వీరభద్ర విజయం, శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం.

(C) వీరభద్ర విజయం, హరవిలాసం, శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం, పండితారాధ్య చరిత్ర.

(D) పండితారాధ్య చరిత్ర, హరవిలాసం, వీరభద్ర విజయం, శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం.

31. (A) ఖాసా సుబ్బారావు, కాశీనాథుని నాగేశ్వరరావు, నార్ల వేంకటేశ్వరరావు, పొత్తూరి వేంకటేశ్వరరావు.
(B) కాశీనాథుని నాగేశ్వరరావు, ఖాసా సుబ్బారావు, నార్ల వేంకటేశ్వరరావు, పొత్తూరి వేంకటేశ్వరరావు.
(C) నార్ల వేంకటేశ్వరరావు, పొత్తూరి వేంకటేశ్వరరావు, కాశీనాథుని నాగేశ్వరరావు, ఖాసా సుబ్బారావు.
(D) పొత్తూరి వేంకటేశ్వరరావు, ఖాసా సుబ్బారావు, కాశీనాథుని నాగేశ్వరరావు, నార్ల వేంకటేశ్వరరావు.

32. (A) పద్యం, వచన కవిత, మినీ కవిత, హైకూ.
(B) వచన కవిత, మినీ కవిత, పద్యం, హైకూ.
(C) హైకూ, మినీ కవిత, వచన కవిత, పద్యం.
(D) మినీ కవిత, పద్యం, హైకూ, వచన కవిత.

33. (A) నేదునూరి గంగాధరం, బిరుదురాజు రామరాజు, నాయని కృష్ణకుమారి, తంగిరాల వేంకట సుబ్బారావు.
(B) బిరుదు రాజు రామరాజు, నాయని కృష్ణకుమారి, తంగిరాల వేంకట సుబ్బారావు, నేదునూరి గంగాధరం.
(C) బిరుదురాజు రామరాజు, నేదునూరి గంగాధరం, నాయని కృష్ణకుమారి, తంగిరాల వేంకట సుబ్బారావు.
(D) నేదునూరి గంగాధరం, నాయని కృష్ణకుమారి, బిరుదురాజు రామరాజు, తంగిరాల వేంకట సుబ్బారావు.

34. (A) కాటమరాజు కథ, బొబ్బిలి యుద్ధం, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కథ, పల్నాటి వీర చరిత్ర.
(B) పల్నాటి వీర చరిత్ర, బొబ్బిలి యుద్ధం, కాటమరాజు కథ, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కథ.
(C) పల్నాటి వీర చరిత్ర, కాటమరాజు కథ, బొబ్బిలి యుద్ధం, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కథ.
(D) బొబ్బిలి యుద్ధం, పల్నాటి వీర చరిత్ర, కాటమరాజు కథ, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కథ.

35. (A) భామహుడు, భరతుడు, ఆనందవర్ధనుడు, దండి.
(B) భరతుడు, భామహుడు, దండి, ఆనందవర్ధనుడు.
(C) దండి, ఆనందవర్ధనుడు, భరతుడు, భామహుడు.
(D) భామహుడు, ఆనందవర్ధనుడు, దండి, భరతుడు.

కింది వాటిలో సరైన జతలు గల వరుసలను గుర్తించండి.

**36.** a కృదంతం — 1. ఏలిక
b క్త్వార్థం — 2. వెళ్ళి
c హ్రస్వ వక్రాలు — 3. ఎ, ఒ
d నిత్య బహువచనం — 4. ఉప్పు

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 2 | 1 | 4 | 3 |
| (C) | 3 | 4 | 2 | 1 |
| (D) | 4 | 3 | 2 | 1 |

**37.** a ప — 1. మూర్ధన్య స్పర్శం
b ట — 2. దంతమూలీయ స్పర్శం
c త — 3. ఉభయోష్ఠ్య స్పర్శం
d క — 4. జిహ్వామూల హనుమూలీయ స్పర్శం

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 4 | 3 | 2 | 1 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 3 | 1 | 2 | 4 |

**38.** a తమిళం — 1. సిరా
b కన్నడం — 2. కెలసం
c పారసీ — 3. పొన్ను
d తుర్కీ — 4. సుల్తాన్

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 2 | 1 | 4 | 3 |
| (C) | 3 | 2 | 4 | 1 |
| (D) | 4 | 3 | 2 | 1 |

**39.** a శుచిముఖి — 1. వసు చరిత్ర
b శుక్తిమతి — 2. ప్రభావతీ ప్రద్యుమ్నం
c సుశీల — 3. మను చరిత్ర
d మనోరమ — 4. పాండురంగ మహాత్మ్యం

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 2 | 1 | 4 | 3 |
| (C) | 2 | 1 | 3 | 4 |
| (D) | 4 | 3 | 2 | 1 |

**40.** a హిరణ్యాక్షుడు 1. వామనుడు
b హిరణ్యకశిపుడు 2. రాముడు
c రావణాసురుడు 3. నృసింహుడు
d బలిచక్రవర్తి 4. వరాహం

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 3 | 4 | 1 | 2 |
| (B) | 4 | 2 | 1 | 3 |
| (C) | 4 | 3 | 2 | 1 |
| (D) | 1 | 2 | 3 | 4 |

**41.** a పౌరాణిక గేయం 1. కామమ్మ కథ
b కరుణరస గేయం 2. కొండల రాయుని కథ
c అద్భుత రస గేయం 3. ఊర్మిళాదేవి నిద్ర
d వీర రస గేయం 4. బాలానాగమ్మ కథ

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 3 | 1 | 4 | 2 |
| (B) | 3 | 2 | 4 | 1 |
| (C) | 1 | 2 | 3 | 4 |
| (D) | 4 | 3 | 2 | 1 |

**42.** a భోజుడు 1. సరస్వతీ కంఠాభరణం
b మహిమ భట్టు 2. రస గంగాధరం
c జగన్నాథ పండిత రాయలు 3. వ్యక్తి వివేకం
d రాజశేఖరుడు 4. కావ్య మీమాంస

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 2 | 3 | 1 | 4 |
| (B) | 1 | 3 | 2 | 4 |
| (C) | 1 | 2 | 3 | 4 |
| (D) | 1 | 3 | 4 | 2 |

**43.** a ప్రజల మనిషి 1. ఓల్గా
b పుట్టు మచ్చ 2. పాటిబండ్ల ఆనందరావు
c పడమటి గాలి 3. వట్టికోట ఆళ్వారు స్వామి
d రాజకీయ కథ 4. ఖాదిర్ మొహియుద్దీన్

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 4 | 3 | 2 | 1 |
| (C) | 3 | 4 | 2 | 1 |
| (D) | 2 | 1 | 4 | 3 |

**44.** దీనిలో సరైన జతను గుర్తించండి.

(A) సమ్మక్క సారక్క జాతర – రాయలసీమ

(B) క్రిస్మస్ – ముస్లిం పండుగ

(C) బతుకమ్మ జాతర – తెలంగాణ

(D) రొట్టెల పండుగ – గుంటూరు

**45.** దీనిలో సరికాని జతను గుర్తించండి.

(A) కాల్డ్వెల్ – ద్రావిడ భాషల తులనాత్మక వ్యాకరణం

(B) రిచర్డ్ ఎం. డార్సన్ – మహాభారత పరిశోధకుడు

(C) సి.పి.బ్రౌన్ – వేమన పద్యాలు

(D) మెకంజి – కైఫీయత్తులు

ఈ గద్య భాగాన్ని అనుసరించి ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

స్త్రీలు పూనుకొనక పోతే సంఘ సంస్కరణ జయప్రదం కాదని వీరేశలింగం విశ్వాసం. అందుకే స్త్రీల కోసం ప్రత్యేకంగా సత్యవతి చరిత్ర, చంద్రమతీ చరిత్ర, సత్య సంజీవని అనే వచన కావ్యాలు రాశారు. సత్యవతి చరిత్ర చదివాక చాలా మంది తమ కుమార్తెలకు 'సత్యవతి' అని పేరు పెట్టుకొన్నారు. చంద్రమతి చరిత్రలో 15 ప్రకరణాలున్నాయి. ఇందులో 10 ప్రకరణాలు చంద్రమతి విద్యాభ్యాసానికి సంబంధించినవే. ఇందులో చంద్రమతి ఉశీనర మహారాజు కూతురులాగ కాదు, ఇన్నీసుపేటలో ఎవరో ధనికుని అమ్మాయిలాగే ఉంటుంది. చివరకు కథ సుఖాంతం అయ్యాక చంద్రమతి తాను చదువుకొన్నది కావటంచేత రాజ్యమంతటా బాలికా పాఠశాలలు స్థాపించింది. పంతులుగారి చేతికి ఏ రాయి దొరికినా చాలు దురాచారం పళ్ళూడకొడతారు.

శాస్త్ర జ్ఞానం పెరగకపోతే దురాచారాలు తొలగవన్న విశ్వాసంతో పంతులుగారు చాలా శాస్త్ర గ్రంథాలు రాసారు. శరీరశాస్త్ర సంగ్రహం, జంతు జ్యోతిశ్శాస్త్ర సంగ్రహం, జంతు స్వభావ చరిత్రము, గర్భిణీ స్త్రీల ఉపయోగార్థం పత్నీ హితసూచని అనే అనేక గ్రంథ రచనలు చేశారు. ప్రకృతి శాస్త్ర విషయాలలో ఒకటి తెలిసినా జనుల మౌఢ్యంలో కొంత భాగం తగ్గుతుందని పంతులుగారి విశ్వాసం.

రాజశేఖర చరిత్రను, సత్యరాజా పూర్వదేశ యాత్రలను కూడా జనుల మౌఢ్యం తగ్గించడానికే రాశారు. రాజశేఖర చరిత్రలో తెలుగు జీవితాలలో ఉన్న మూఢ విశ్వాసాలు, దురాచారాలు, దురభిమానాలు, ముఖస్తుతులు, మోసాలు, భూత వైద్యాలు, ఎన్నో వర్ణించి తూర్పార పట్టారు. మన సాహిత్య చరిత్రలో రాజశేఖర చరిత్ర ఒక మైలు రాయి మాత్రమే కాదు. సరిహద్దు ఫలకం.

46. జనుల మౌఢ్యం తగ్గించడానికి చేసిన రచనలు

(A) సత్యవతీ చరిత్ర, చంద్రమతీ చరిత్ర

(B) రాజశేఖర చరిత్ర, సత్యరాజా పూర్వదేశ యాత్రలు

(C) చంద్రమతీ చరిత్ర, సత్యసంజీవని

(D) సత్యసంజీవని, సత్యవతీ చరిత్ర

47. కందుకూరి రాసిన శాస్త్ర గ్రంథం

(A) జంతుశాస్త్ర సంగ్రహం

(B) రాజశేఖర చరిత్ర

(C) సత్యరాజా పూర్వ దేశ యాత్రలు

(D) చంద్రమతీ చరిత్ర

48. సంఘ సంస్కరణ కోసం కందుకూరి చేసిన రచన

(A) చంద్రమతీ చరిత్ర

(B) శరీరశాస్త్ర సంగ్రహం

(C) సత్యసంజీవని

(D) రాజశేఖర చరిత్ర

49. ఈ పుటలో ఇచ్చిన రచనల వరుస

(A) జ్యోతిశ్శాస్త్ర సంగ్రహం, రాజశేఖర చరిత్ర, చంద్రమతీ చరిత్ర.

(B) జ్యోతిశ్శాస్త్ర సంగ్రహం, చంద్రమతీ చరిత్ర, రాజశేఖర చరిత్ర.

(C) చంద్రమతీ చరిత్ర, రాజశేఖర చరిత్ర, జ్యోతిశ్శాస్త్ర సంగ్రహం.

(D) చంద్రమతీ చరిత్ర, జ్యోతిశ్శాస్త్ర సంగ్రహం, రాజశేఖర చరిత్ర.

50. బాలికా పాఠశాలను స్థాపించింది ఎవరు ?

(A) సత్యవతి

(B) సత్యరాజు

(C) చంద్రమతి

(D) రాజశేఖరుడు

**Space For Rough Work**